

2లో

# ప్రభుత్వ భూములను మింగుతున్న చోటా నాయకులు


RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
నవంబర్ : 04 శనివారం సంపుటి : 27 సంచిక : 244


## సామాజిక బస్సు యాత్ర పై ఎమ్మెల్యే కేపీ సమీక్ష



అగ్ని న్యూస్,మార్కాపురం: పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సామాజిక సాధికార బస్సు యాత్ర పై శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపీ నాగార్జున రెడ్డి మాట్లాడుతూ ఈ బస్సు యాత్ర విజయవంతం చేసేందుకు ప్రతి నాయకుడు, కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. 2లో

## భవిష్యత్తు కు గ్యారెంటీ కి జనాధరణ

### - 33వ వార్డులో అట్టహాసంగా కార్యక్రమం





అగ్ని న్యూస్,మార్కాపురం: తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న బాబు షూరిటీ, భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం శుక్రవారం మార్కాపురం పట్టణంలోని 33 వ వార్డులో అట్టహాసంగా కొనసాగింది. 33 వార్డు కౌన్సిలర్ నాలి కొండయ్య యాదవ్ ఆధ్వర్యంలో మార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి, పార్టీ నాయకులు ఇంటింటికి వెళ్లి టిడిపి మినీ మేనిఫెస్టో కాగితాలను అందజేశారు. ఈ సందర్భంగా కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ,వచ్చే ఎన్నికల్లో టిడిపి విజయం తథ్యమని రైతులకు,నిరుద్యోగులకు అండగా టిడిపి ప్రభుత్వం 2లో

# కృష్ణా జలాల కోసం సమైక్య పోరాటం ఎంతో అవసరం

### - జిల్లా రైతు సదస్సులో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ



అగ్ని న్యూస్,మార్కాపురం: కృష్ణా జలాల పునః పంపిణీ పై కేవలం రాజకీయ కుట్రతో కేంద్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసిందని, ఇదే అమలు అయితే ఆంధ్ర రాష్ట్రం ఎడారి ప్రాంతంగా మారబోతుందని, ఈ గెజిట్ కు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైంది అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే. రామకృష్ణ పిలుపునిచ్చారు.కృష్ణాజలాల పంపిణీపై మోడీ ప్రభుత్వం విడుదలచేసిన బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ వలన సాగునీటి ప్రాజెక్టుల భవిష్యత్తు అనే అంశంపై సిపిఐ అధ్వర్యంలో శుక్రవారం జిల్లాస్థాయి సదస్సు స్థానిక పూల సుబ్బయ్య శాంతిభవన్లో నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి నాసరయ్య అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన రామకృష్ణ మాట్లాడుతూ నిత్యం కరువు కాటకాలతో సతమతమవుతున్న పశ్చిమ ప్రకాశానికి ఆశాజ్యోతి అయిన పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు భవిష్యత్తు ప్రశ్నార్ధకంగా మారబోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటివరకు పశ్చిమ ప్రకాశానికి కృష్ణా జలాలు కాస్త ఆలస్యంగా నైనా అందుతాయని, ఈ ప్రాంత ప్రజలు ఆశించారని, అయితే నేడు మోడీ ప్రభుత్వం కేవలం తెలంగాణ రాష్ట్రంలో జరగబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని,రాజకీయ లబ్ధి కోసం గెజిట్ నోటిఫికేషన్ జారి చేసిందని విమర్శించారు.ఈ గెజిట్ నోటిఫికేషన్ వలన ఒక్క వెలుగొండ ప్రాజెక్టు మాత్రమే గాక, పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటరీ, నాగార్జునసాగర్ అయకట్టు ప్రాంతమంతా నిరుపయోగంగా, భీడు భూములుగా మారనున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.బచావత్ ట్రిబ్యునల్ ప్రకారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 811 టిఎంసి ల కృష్ణా జలాలను కేటాయించగా, రాష్ట్ర విభజన అనంతరం ఆంధ్ర ప్రదేశ్ కు 512 టీఎంసీలు,తెలంగాణ రాష్ట్రానికి 299 టీఎంసీల నీటిని కేటాయించడం జరిగిందన్నారు.అయితే తెలంగాణ రాష్ట్రం ఇప్పటికే వారికి కేటాయించిన దానికన్నా ఎక్కువగానే నీటిని వినియోగించుకుందని

## ప్రభుత్వ భూములను మింగుతున్న చోటా నాయకులు

అగ్నిన్యూస్,గిద్దలూరు: వైసిపి చోటా నాయకులు మండలంలోని ప్రభుత్వ భూములపై కన్నేశారు. మండలంలోని కొత్తకోట పంచాయతీ లోని తాళ్లపల్లి గ్రామంలో ప్రభుత్వ భూములను ఆక్రమించి మూగ జీవాలకు నీరు నిల్వ ఉండే భూములను కూడా లేకుండా చేస్తున్నారు. గతంలో ఇదే ఆక్రమణల గురించి గ్రామస్తులు ఆర్ డి ఓ కి, అప్పటి తహసీల్దార్ కు ఫిర్యాదు ఇవ్వగా విచారణ కు ఆదేశించారని గ్రామస్తులు చెబుతున్నారు.అయితే ఆక్రమణ దారులు రాజకీయాలు చేసి తప్పుడు నివేదికలు ఇచ్చేలా ప్రభావితం చేసినట్టు గ్రామాల్లో పుకార్లు వెల్లువెత్తాయి. నీటి నిల్వలకు ఉపయోగపడే కుంటలను ఆక్రమణదారుల నుండి తిరిగి ప్రభుత్వం స్వాదీనం చేసుకోవాలని గ్రామ రైతులు డిమాండ్ చేస్తున్నారు. గతంలో ఆక్రమణలు తొలగించి ఉంటే వర్షాలు పడినప్పుడు నీరు చేరి భూగర్భ జలాలు అడుగంటేవి కాదని రైతాంగం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భూగర్భ జలాలు అడగంటటానికి కారణం ఈ భూ ఆక్రమణ దురాక్రమణలే కారణం అని పాడిరైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు మేత పోరంబోకు, రాళ్ళగుట్ట, భవాని (తాళ్లపల్లి )చెరువు లాంటిప్రజా ప్రయోజన కరమైన వాటిని ఆక్రమిస్తే గ్రామ, మండల స్థాయి అధికారులు చోద్యం చూస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.స్పందన కార్యక్రమంలో వీటిపై అర్జీ లు ఇచ్చిన ఫలితం శూన్యమని, రాళ్ళగుట్ట, చెరువు, మేతపోరంబోకు లాంటి ప్రభుత్వ భూములను రికార్డుల ఆధారంగా సర్వే నిర్వహించి హద్దులు చూపించాలని గ్రామ రైతులు, మండల తహసీల్దార్ ను మండల సర్వేయర్ ను వేడుకుంటున్నారు. ప్రభుత్వ భూములల్లో ఉన్న దురాక్రమణలను తొలగించాల్సిన భాధ్యత సంబంధిత రెవిన్యూ అధికారులదే కానీ అధికారులు స్పందిస్తారో లేదోనని రైతులు సంశయిస్తూ ఎదురు చూస్తున్నారు.గ్రామంలోని అసైండ్ భూములు కొని ప్రక్కనే ఉన్న ప్రభుత్వ భూములను ఆక్రమిస్తున్న గత, ప్రస్తుత అధికారగణం పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు. దురాక్రమణల వలన మూగజీవాలకు ప్రాణ సంకట పరిస్థితులు ఏర్పడితే వచ్చే పాపం తిలా పాపం తలా పిడికెడు అన్నట్టు దురాక్రమణలు చేసిన వారిదేనని వాటిని తొలగించాల్సిన తొలగించని అధికారులది, అలాగే దురాక్రమణలను ప్రోత్సహిస్తున్న నాయకులదే అని జనం విమర్శిస్తున్నారు. జిల్లా కలెక్టర్, డి ఆర్ ఓ, సబ్ కలెక్టర్, జిల్లా సర్వేయర్, గిద్దలూరు మండల తహసీల్దార్ లు ఇప్పటికైనా ఈ అక్రమణలపై దృష్టి పెట్టి మూగ జీవాలకు మేత, నీరు అందేలా, భూగర్భ జలాలు వృద్ధి చెందేలా,ప్రభుత్వ భూములకు హద్దులు ఏర్పాటు చేసి,ఆక్రమణ దారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు వేడుకొంటున్నారు.

## సామాజిక బస్సు యాత్ర పై ఎమ్మెల్యే కేపీ సమీక్ష

రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన పథకాలు ప్రజలకు వివరిస్తూ, బిసి, యస్సీ, యస్టీ ల కోసం జగనన్న చేపట్టిన పథకాలు ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగుతోంది అని యాత్ర గురించి వివరించారు. ఈ యాత్ర విజయవంతం చేసేందుకు సన్నాహాలు చేయడం కోసం సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ సమావేశంలో మండలంలోని కన్వీనర్లు జె.సి.యస్. మండల కన్వీనర్లు, మండల సర్పంచులు, యమ్ పి.టి.సి.లు,గ్రామ సచివాలయం కన్వీనర్లు,గ్రామ పార్టీ అధ్యక్షులు,పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## భవిష్యత్తు కు గ్యారెంటీ కి జనాధరణ

ఉంటుందని,మహిళా సాధికారత లక్ష్యంగా చంద్రబాబు నాయుడు పనిచేస్తారని హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని విమర్శించారు.అందుకే చంద్రబాబు నాయుడుని ఎటువంటి సాక్ష్యాధారాలు లేకుండా అరెస్టు చేశారని ఆరోపణలు చేశారు. భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నాయకులకు 33 వ వార్డు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కందుల రామిరెడ్డి, వక్కలగడ్డ మల్లికార్జున, తాళ్లపల్లి సత్యనారాయణ,నాలి కొండయ్య యాదవ్, కనిగిరి బాల వెంకటరమణ, ఆలంపల్లి శ్రీనివాసులు, ఎల్ శ్రీను, చిలకపాటి చెన్నయ్య, గఫార్,ఖాన్, పఠాన్ ఇబ్రహీం, అంజన్ సింగ్,లింగమయ్య తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ఇప్పుడు మీ చేతిలో:

## ఏఎంసి చైర్మన్ గా సింగారెడ్డి నాగమణి

### - వైస్ చైర్మన్ గా కొర్రపోలు జయరావు





అగ్ని న్యూస్,ఎర్రగొండపాలెం: ఎర్రగొండపాలెం వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ గా సింగారెడ్డి నాగమణిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు చైర్మన్ తరపున ఆమె భర్త పోలిరెడ్డి, రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ చేతుల మీదుగా శుక్రవారం ఉత్తర్వుల కాపీ అందుకున్నారు. వెలగపూడి సచివాలయంలోని మంత్రి చాంబర్లో జరిగిన ఈ కార్యక్రమంలో త్రిపురాంతకం ఎంపీపీ కోట్ల సుబ్బారెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ పిచ్చయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మూర్తి రెడ్డి,పుల్లలచెరువు కన్వీనర్ బివి సుబ్బారెడ్డి, ఎంద్రపల్లి స్వామి,పబ్బిశెట్టి శీను తదితరులు పాల్గొని అభినందనలు తెలిపారు.

### నూతనంగా నియమితులైన కమిటీ వివరాలు

గౌరవ చైర్మన్ గా స్థానిక ఎమ్మెల్యే, మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్,
చైర్మన్ గా సింగారెడ్డి నాగమణి పోలిరెడ్డి
వైస్ చైర్మన్ గా కొర్రపోలు జయరావు,సభ్యులు గా : హసవత్ హనిమిబాయ్, కుక్క ముడి మరియమ్మ, జడ్డా కుమారి, పల్లె సుస్మిత, బత్తుల గంగమ్మ, దూదేకుల కాశమ్మ, దుగ్గంపూడి అంబమ్మా, పంది గంగరాజు, రేల వెంకట రమణారెడ్డి, అల్లు రాంభూపాల్ రెడ్డి, దోగి పర్తి సంతోష్ కుమార్, కొల్లా నారాయణమ్మ, దూదేకుల చిన్న మౌలాలి ఉన్నారు.

పంతులు
మెస్
యన్.యస్.నగర్, మార్కాపురం
టి.శివకేశవ
9885934854, 6281798511

## తహశీల్దార్ కు రు.10వేల జరిమానా




బాపట్ల, అగ్ని న్యూస్:బాపట్ల మండల తహసీల్దార్ కు రూ.10 వేలు జరిమానా విధిస్తూ రాష్ట్ర సమాచార కమిషన్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. స.హ చట్టం కింద రైతు కోరిన సమాచారం ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో బాపట్ల తహసీల్దారు సుధారాణికి రాష్ట్ర సమాచార కమిషనర్ కె.జనార్ధనరావు రూ.10వేల జరిమానా విధించారు. మంచాల శ్రీనివాసరెడ్డి తన భూమి వివరాలు కోరుతూ స.హ చట్టం ద్వారా దరఖాస్తు చేశాడు. దీనిపై తహసీల్దారు స్పందించలేదు. బాధిత రైతు సమాచార కమిషనర్ కార్యాలయంలో ఫిర్యాదు చేయగా తహసీల్దారుకు రూ.పది వేల జరిమానా విధించారు.

## అండర్ 19 కబడ్డీ జట్టు లో ఎకెవికె విద్యార్థులకు చోటు



అగ్ని న్యూస్,ఒంగోలు: ఈనెల 2న చీరాల సెయింట్ మార్క్స్ లూథరన్ జూనియర్ కళాశాలలో నిర్వహించబడిన ఎస్జీఎఫ్ అండర్-19 ప్రకాశం జిల్లా కబడ్డీ జట్టులో ఒంగోలు ఆంధ్ర కేసరి విద్యా కేంద్రం (ఎకెవికె) జూనియర్ కళాశాల నుండి ఆరుగురు విద్యార్థులకు చోటు దక్కింది. యు.సాగర్, జి.అశోక్,ఆర్. లీలపవన్, డి. గోపిరాజు, బి. హరినాథ్,కే.సాయిరాంలు చోటు దక్కించుకున్నారని కళాశాల ప్రిన్సిపల్ కోలగట్ల వెంకటేశ్వరరెడ్డి తెలిపారు.వీరు పశ్చిమగోదావరి జిల్లా విడవలూరు లో నిర్వహించనున్న అండర్-19 స్టేట్ మీట్ లో విజయం సాధించాలని కళాశాల సెక్రెటరీ,కరస్పాండెంట్ పల్లపు చెంచు రామయ్య , ప్రిన్సిపల్ కోలగట్ల వెంకటేశ్వర్ రెడ్డి , వైస్ ప్రిన్సిపల్ నేప్పులి చింపారావు, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ హరి రామ జోగయ్య ఆకాంక్షించారు.

## బాల్య వివాహాల నిరోధానికి ప్రతీ ఒక్కరు కృషి చేయాలి

### - గ్రామ సర్పంచ్ బలుసుపాటి



అగ్ని న్యూస్, పెద్దారవీడు: బాల్య వివాహాల నిరోధానికి ప్రతీ ఒక్కరు కృషి చేయాలని సర్పంచ్ బలుసుపాటి నాగరాజు తెలిపారు.మండలంలోని బోయద గుంపుల గ్రామ సచివాలయం లో శుక్రవారం ఉదయం 11 గంటలకు బాల్య వివాహాల నిరోధక చట్టం గురించి కార్యక్రమం సర్పంచి అధ్యక్షత జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ బాల్య వివాహాలు జరగకుండా ఉండటానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిందేనని, అమ్మాయి వయసు 18, అబ్బాయి వయసు 21సంవత్సరాలు దాటిన తర్వాత మాత్రమే పెళ్ళిళ్లు చేయాలని గ్రామాలలో బాల్య వివాహాల నిరోధక కమిటీతో పాటు బాల్య వివాహాల నిషేధ చట్టం 2006పై అవగాహన కల్పించాలన్నారు. బాల్యవివాహాల వల్ల జరిగే నష్టాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమములో పంచాయతీ కార్యదర్శి ఒ.శ్రీనివాసరావు, వార్డు మెంబర్, మహిళా పోలీస్ హరిత, ఇంజినీరింగ్ అసిస్టెంట్ వి శ్రీనివాస రెడ్డి, అంగన్వాడీ కార్యకర్తలు, ఏఎన్ఎంలు, వీఆర్వో తిమ్మయ్య, ,ఆరోగ్య సిబ్బంది, డ్వాక్రా మహిళా సంఘాల గ్రూపు మహిళలు,వాలంటీర్స్, గ్రామస్తులు పాల్గొన్నారు.



## ప్రశాంతంగా జాతీయ సాధన సర్వే పరీక్ష

అగ్ని న్యూస్, యర్రగొండపాలెం: జాతీయ సాధన సర్వే పరీక్ష ను ప్రశాంతంగా నిర్వహించినట్లు యం ఈ ఓ ఆంజనేయులు తెలిపారు. ఆయన మాట్లాడుతూ యర్రగొండపాలెం మండలంలోని 32 పాఠశాలల్లో 3,6,9 తరగతులకు చెందిన 1351 మంది విద్యార్థులకు, 1240 మంది ఈ పరీక్షను రాసినట్లు అయన తెలిపారు. ఇందుకుగాను 47 మంది ఫీల్డ్ ఇన్విజిలేటర్స్ నీ వినియోగించినట్లు ఆంజనేయులు తెలిపారు. ఈ పరీక్ష ద్వారా విద్యార్థుల సామర్థ్యాలను తెలుసుకోడానికి విలుపడుతుందని తద్వారా వారి సామర్థ్యాలు పెంచడానికి ఎలాంటి చర్యలు తీసుకోవాలని తెలుస్తుందన్నారు. మండలాన్ని 6రూట్లు గా విభజించి సి ఆర్ పి లను రూట్ ఆఫీసర్లు గా నియమించామని తెలిపారు.యం ఈ ఓ 2 మల్లు నాయక్ మాట్లాడుతూ ఈ పరీక్ష లో తెలుగు, ఇంగ్లీష్, గణితంలలో సామర్థ్యాలను పరీక్షించడం జరుగుతుందని, ప్రతి తరగతి లో 30 మంది గానీ,అంత కు తక్కువ గానీ విద్యార్థులు పరీక్ష రాయడం జరిగింది అన్నారు. ఇందుకు సహకరించిన హెచ్ ఎం, ఇన్విజిలేటర్ల కి ధన్యవాదాలు తెలిపారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# బాల్య వివాహాల వల్ల అనర్ధాలు



అగ్ని న్యూస్, గిద్దలూరు: మండలంలోని ముండ్లపాడు -1 సచివాలయం లో జరిగిన గ్రామసభ లో బాల్యవివాహాలు నిర్మూలంచటం, వాటివల్ల జరిగే దుష్ప్రయోజనాలగురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో పంచాయతీ సెక్రటరీ సుబ్బారావు మాట్లాడుతూ బాల్య వివాహాల వల్ల అనర్ధాలు కలుగుతాయి అని అన్నారు. మానసిక, శారీరక ఒత్తిడి పెరుగుతుంది అని అన్నారు. సచివాలయం సిబ్బంది, వాలంటరిలు, అంగన్వాడి కార్యకర్తలు,ముండ్లపాడు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కిట్స్ లో డిజైన్ టూల్స్ పై వర్క్ షాప్



అగ్ని న్యూస్, మార్కాపురం: కిట్స్ కళాశాలలో ఈ సి ఈ విభాగం 4 వ సంవత్సరం విద్యార్థులకు నరేష్ టెక్నాలజీస్ ఆధ్వర్యంలో వి ఎల్ ఎస్ ఐ ఆరిజిన్ డిజైన్ టూల్స్ పై వర్క్ షాప్ శుక్రవారం నిర్వహించారు. కళాశాల కరస్పాండెంట్ అన్నా కృష్ణ చైతన్య మాట్లాడుతూ వర్క్ షాప్ లను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఇటువంటి వర్క్ షాప్ లను మరిన్ని నిర్వహిస్తామని తెలిపారు. వి ఎల్ ఎస్ ఐ టూల్స్ ఉద్యోగ అవకాశాలను తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డా వెన్నా కృష్ణా రెడ్డి, ఏఓ బి. ప్రభాకర్, ప్రోగ్రాం కో ఆర్డినేటర్ సత్యనారాయణ, కే సి హెచ్ మల్లారెడ్డి, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# అత్యంత అసమర్థ ప్రభుత్వం నడుపుతున్న జగన్

## - కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నేత తులసి రెడ్డి విమర్శ



అగ్ని న్యూస్, మార్కాపురం: రాష్ట్రంలో అత్యంత అసమర్థ ప్రభుత్వం సాగుతోంది అని, సిఎం జగన్ మోహన్ రెడ్డి అసమర్థ ముఖ్యమంత్రి గా చరిత్రలో నిలిచిపోతారని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు తులసి రెడ్డి వ్యాఖ్యానించారు. శుక్రవారం ఆయన ప్రెస్ క్లబ్ లో స్థానిక నాయకులు సైదా,జావిద్ అన్వర్, మెడబలిమి వెంకటేశ్వర్లు తో కలిసి మీడియాతో మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ జగన్ దగ్గర డబ్బులు లేకనే ప్రాజెక్టు లు పూర్తి చేయడం లేదు అన్నారు. వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణం నత్తనడకన సాగుతోంది అని దుయ్యబట్టారు. వెయ్యి కోట్లు నిధులు ఇస్తే, ప్రాజెక్టు పూర్తి అవుతుంది అని,అయితే ఈ ప్రభుత్వం కేవలం వంద కోట్లు ఇచ్చిందని విమర్శించారు. రాష్ట్రంలో ఏ ఒక్క ప్రాజెక్టు పూర్తి చేసే దుమ్ము జగన్ కు లేదు అన్నారు. మార్కాపురం కేంద్రం గా జిల్లా ఏర్పాటు చేయాలని ఇక్కడి ప్రజలు ఆందోళనకు దిగినా, జగన్ స్పందించకపోవడం దారుణం అని అన్నారు.

# జనం కోసం జనార్ధన్ కు అంతా రెఢీ




అగ్ని న్యూస్, ఒంగోలు:జనం కోసం జనార్ధన్ పేరుతో రెండు నెలల పాటు జనం మధ్యలోకి దామచర్ల జనార్ధన్ వినూత్న కార్యక్రమానికి ప్రణాళిక సిద్ధం చేశారు. ప్రజా సమస్యలు తెలుసుకొనేందుకు, రాష్ట్రంలో జరుగుతున్న అరాచక పాలన గురించి వివరించేందుకు దామచర్ల జనార్దన్ వెంట కలిసి నడుద్దాం అని టీడీపీ నాయకులు పిలుపునిచ్చారు. జనార్ధన్ అన్న తో అడుగేయ్యండి.. రాష్ట్రంలో జరుగుతున్న అరాచక పాలన, నిరంకుశ పాలన పై గర్జించండి అని అన్నారు.నేటి నుండి ఒంగోలు నియోజకవర్గం లో జనం కోసం జనార్ధన్, బాబు షూరిటీ- భవిష్యత్ కు గ్యారెంటీ పేరుతో రెండు నెలలు పాటు ప్రజా సమస్యల పోరాడేందుకు, చంద్రబాబు మినీ మ్యానిపెస్టోను ను ప్రజలోకి తీసుకెళ్లుటకు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గత 5 సంవత్సరాలలో అభివృద్ధి కి నోచుకోని ఒంగోలు నియోజకవర్గంను మరింత అభివృద్ధి పదంలో నడుపుటకు ప్రజల మధ్యకు జనార్దన్ రావడాన్ని ప్రజలు స్వాగతించేందుకు సిద్ధం కావాలని కోరారు. శనివారం మొదటిగాఒంగోలు మండలం ఉలిచి గ్రామం నుండి ఉదయం 10.30గంటలకు కార్యక్రమం ప్రారంభిస్తాం అన్నారు.ఈ కార్యక్రమం లో నియోజకవర్గం లోని ప్రజలు, టీడీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని నాయకులు కోరారు.

### ఓబులరెడ్డి హాస్పిటల్ ని సందర్శించిన

# కాంగ్రెస్ నేత తులసి రెడ్డి



అగ్ని న్యూస్, మార్కాపురం: మార్కాపురం లో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి రైతు సదస్సుకు హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకులు తులసి రెడ్డి మర్యాద పూర్వకంగా కందుల ఓబుల రెడ్డి మల్టీ స్పెషలిటీ హాస్పిటల్ ని సందర్శించారు. అత్యున్నత పరికరాలతో, అన్ని రకాల సౌకర్యాలతో హాస్పిటల్ ఏర్పాటు చేయడం అభినందనీయమని కొనియాడారు. గౌతమ్ నాగి రెడ్డి, తన పెద్దల పేరు మీద హాస్పిటల్ స్థాపించి వెనుక బడిన పశ్చిమ ప్రకాశం ప్రాంతానికి సేవ చేయడం వారి కుటుంబ సేవా దృక్పథానికి అద్దం పడుతుందని తెలియ జేశారు. తులసి రెడ్డి వెంట షేక్ సైదా, ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు హాస్పిటల్ ని సందర్శించారని హాస్పటల్ అధినేత కందుల గౌతమ్ నాగిరెడ్డి తెలిపారు.

# జగనన్న ఆరోగ్య సురక్ష

### కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కేపీ



అగ్ని న్యూస్,మార్కాపురం: పట్టణం 34,35 వార్డులో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులో ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి పాల్గొన్నారు. పేదలకు ఉచితంగా వైద్యం అందించాలని సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రజల కోసం ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని ఎమ్మెల్యే అన్నారు. ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలియజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బాలమురళీకృష్ణ, మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ ఇస్మాయిల్, మున్సిపల్ కమిషనర్ గిరీష్ కుమార్, పట్టణ జేసీఎస్ కన్వీనర్ పత్తి రవిచంద్ర,35 వ వార్డు ఇంచార్జ్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు గుంటక చెన్నారెడ్డి వనజాక్షి, 34 వ వార్డు ఇంచార్జ్ రోజ్ లిడియా, 11వ వార్డు ఇంచార్జ్ ఉత్తమ్ కుమార్, సచివాలయం సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా ఎడ్యుకేషనల్ అచీవ్మెంట్ సర్వే





అగ్ని న్యూస్,కంభం: మండలంలో స్టేట్ ఎడ్యుకేషనల్ అచీవ్మెంట్ సర్వేను పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించినట్లు ఎంఈఓ.బి.మాల్యాద్రి తెలిపారు. శుక్రవారం మండలంలోని కందులాపురం ప్రాథమికోన్నత పాఠశాల, అంబేడ్కర్ గురుకుల పాఠశాల, ఆదిఆంధ్ర ప్రాథమిక పాఠశాల, బాలికోన్నత పాఠశాల, ఆల్ఫా ప్రాథమిక, ఉన్నత పాఠశాల, కంభం ప్రభుత్వ ఉన్నత పాఠశాల తదితర పరీక్షా కేంద్రాలను ఎంఈఓ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్ష నిర్వహణ,ఓఎంఆర్ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించి సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ పాఠశాలల్లో విద్యా సామర్థ్యాలను అంచనా వేసేందుకు 3, 6, 9వ తరగతి విద్యార్థులకు పరీక్ష నిర్వహించి,వారి వారి వాస్తవ సామర్థ్యాలను జాతీయ స్థాయిలో అంచనా వేయనున్నట్లు తెలిపారు. ప్రశ్నలకు సమాధానంగా విద్యార్థి ప్రతిస్పందనలను ఆప్టికల్ మార్క్ రికగ్నిషన్ విధానంలో నిర్వహిస్తున్నందున పాఠశాల స్థాయిలోనే పోటీ పరీక్షలను ఎదుర్కొనే సంసిద్ధతా లక్ష్యాలను సాధించడానికి అవకాశం ఉంటుందని అన్నారు. అనంతరం అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి,విద్యార్థుల సంఖ్య, పౌష్టికాహార నాణ్యతను పరిశీలించారు. ఈకార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,సిఆర్పీలు పాల్గొన్నారు.





అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy



# వచ్చే సార్వత్రిక ఎన్నికలకు యంత్రాంగం సిద్ధం అవ్వాలి

**- కలెక్టర్ దినేష్ కుమార్**

అగ్ని న్యూస్, ఒంగోలు: వచ్చే సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ. ఎస్. దినేష్ కుమార్ చెప్పారు. శుక్రవారం రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్.పి.లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా నుంచి ఎస్.పి. మలికా గర్గ్ తో కలిసి ఆయన సమావేశం లో పాల్గొన్నారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణపై తీసుకుంటున్న చర్యల గురించి కలెక్టర్, ఎస్.పి.లు ఆయనకు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో తగినంత మంది సెక్టార్ ఆఫీసర్లు, మైక్రోఅబ్జర్వర్లు, ప్రిసైడింగ్ ఆఫీసర్లు, బి.ఎల్.ఓ.లు ఉన్నారన్నారు. గతంలో ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ఒంగోలు, బాపట్ల పార్లమెంటు స్థానాలకు ఎన్నికలు జరిగాయని ఆయన తెలిపారు. ప్రస్తుతం ప్రకాశం జిల్లాకు సంబంధించి ఒంగోలు పార్లమెంట్తో పాటు 8 అసెంబ్లీ నియోజకవర్గ స్థానాలకు ఎన్నికలు జరుగనున్నట్లు ఆయన చెప్పారు. జిల్లాలో ఉన్న 2,183 పోలింగ్ స్టేషన్లను పరిశీలించి అందులో సమస్యాత్మక పోలింగ్కేంద్రాలను గుర్తించి నివేదిక సమర్పించడానికి తహశీల్దార్, ఎస్.ఐ.లను బృందంగా ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ చెప్పారు. అదే విధంగా ఎన్నికల సమయంలో సిబ్బందికి ఆరోగ్య సమస్యలు తలెత్తితే నగదు రహిత వైద్యం అందించడం కోసం జిల్లాలోని అన్ని నెట్వర్క్ ఆసుపత్రులను గుర్తించామన్నారు. ఎస్.పి. మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికల సమయంలో శాంతి భద్రతల పర్యవేక్షణ, అక్రమంగా డబ్బు, మద్యం తరలింపును అడ్డుకోవడానికి చేపట్టబోతున్న చర్యలను వివరించారు. ఈ అంశాలకు సంబంధించి గత రెండు సాధారణ ఎన్నికలలో జిల్లా యంత్రాంగం తీసుకున్న చర్యలను ఆమె వివరించారు. అనంతరం సి.ఈ.ఓ. శ్రీ ముఖేష్ కుమార్ మీనా మాట్లాడుతూ జిల్లాలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో మైక్రోఅబ్జర్వర్లను నియమించాలన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్.పి. నాగేశ్వరరావు, తదితర అధికారులు పాల్గొన్నారు.






Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)




# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో దాతలకు సన్మానం

అగ్ని న్యూస్,గిద్దలూరు: రాచర్ల మండలంలో వాసవి క్లబ్ ఆధ్వర్యంలో చేస్తున్న సేవా కార్యక్రమాలకు సహకరించిన గుడిమెట్ట ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దర్శి శివప్రసాద్ ను, పిల్లలమర్రి రవి, బచ్చు గణేష్ ,సూరే వేణుగోపాల్ ను వాసవిక్లబ్ రీజినల్ చైర్మన్ మాగులూరి శ్రీకాంత్ సన్మానించారు.ఈ సందర్భంగా వాసవి క్లబ్ ఆధ్వర్యంలో పేదవారికి, పేద విద్యార్థులకు చేస్తున్న సేవా కార్యక్రమాలకు సహాకారించిన దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే గుడిమెట్ట ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సునునిర్వహించడం జరిగినది. ప్రతి విద్యార్థి క్రమ శిక్షణతో చదవి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకోని రావాలి అని అన్నారు.ప్రతి విద్యార్థి ఒక లక్ష్యంతో చదవాలి అని ఉపాధ్యాయులను ఆదర్శంగా తీసుకోవాలి అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దర్శి శివప్రసాద్ మాట్లాడుతూ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో పేదవారికి పేద విద్యార్థులకు చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని వాసవి క్లబ్ రీజినల్ చైర్మన్ మాగులూరి శ్రీకాంత్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)

# కృష్ణా జలాల కోసం సమైక్య పోరాటం ఎంతో అవసరం

ఆరోపించారు. మరోవైపు కర్ణాటక కూడా ఇష్టారీతిన కృష్ణా జలాలను వినియోగిస్తుందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సాక్షాత్తు ఢిల్లీలో ఉన్న రోజే కేంద్ర ప్రభుత్వం కృష్ణా జలాల పంపిణీ పై గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసినప్పటికీ, కేంద్ర ప్రభుత్వ వైఖరి గురించి ఒక్క మాట కూడావిమర్శించలేని అసమర్ధ ముఖ్యమంత్రి జగన్ అని విమర్శించారు. ఈ గెజిట్ నోటిఫికేషన్ వల్ల ఉమ్మడి రాయలసీమ జిల్లాలతో పాటు ప్రకాశం, నెల్లూరు జిల్లాలు శాశ్వితంగా ఎడారి ప్రాంతాలుగా మారుతాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ మీడియా సెల్ రాష్ట్ర నాయకులు ఎన్ తులసి రెడ్డి మాట్లాడుతూ మోడీ మోసపూరిత విధానాల వలన, ముఖ్యమంత్రి జగన్ అసమర్ధ పాలన ఫలితంగా రాష్ట్రం తీవ్రంగా నష్టపోయిందని విమర్శించారు. రాష్ట్రంలో ప్రధానంగా ఉన్న నాగావళి ,కృష్ణ, గోదావరి, పెన్నా ,వంశధార తదితర నదులపై నిర్మిస్తున్న ఏ ఒక్క ప్రాజెక్టు కూడా జగన్ హయాంలో పూర్తికాలేదని విమర్శించారు. ప్రధానంగా గోదావరి పై నిర్మిస్తున్న పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులు ఏమాత్రం ముందుకు సాగడం లేదని అన్నారు. రాష్ట్ర విభజన సమయంలో పోలవరాన్ని జాతీయ ప్రాజెక్టుగా గుర్తించి తాము పూర్తి చేస్తామని చెప్పిన బిజెపి నిధులు కేటాయించకుండా కాలక్షేపం చేస్తుందని విమర్శించారు. ఇంత జరుగుతున్న ముఖ్యమంత్రి జగన్ ఎప్పుడు కూడా మోడీని ప్రశ్నించే ధైర్యం చేయడం లేదని అన్నారు. కర్ణాటక రాష్ట్రంలో ఆల్మట్టి డ్యాం పై ప్రస్తుతం 519 మీటర్లు ఎత్తు ఉండగా, దాని పరిధిని 524 మీటర్ల ఎత్తు పెంచుతూ నిర్మాణ పనులు సాగుతున్నాయని, ఇదే జరిగితే అదనంగా 130 టీఎంసీల నీటి సామర్థ్యం ఆ ప్రాజెక్టులో పెరుగుతుందని, దీని ఫలితంగా దిగువనున్న మన రాష్ట్రానికి నీటి విషయంలో తీవ్ర అన్యాయం, ప్రమాదం జరుగనుందని ఆందోళన వ్యక్తం చేశారు. రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల రంగ నిపుణులు బి. దశరథరామిరెడ్డి మాట్లాడుతూ రాయలసీమలో అంతర్భాగంగా ఉన్న ప్రకాశం అనాదిగా కరువుతో తల్లడిల్లి పోతుందని అన్నారు. నదుల్లో ఉన్న నీటిని ఉపయోగించు కోకపోవడంతో నీరు సముద్రంలోకి వృధాగా పోతుందని అన్నారు. కృష్ణా జలాల కోసం పెద్ద ఎత్తున ఉద్యమించాలని పిలుపునిచ్చారు. టిడిపి మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ గత ఏడు దశాబ్దాలుగా పశ్చిమ ప్రకాశం వివక్షతకు గురవుతూనే ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. తాను అధికారంలోకి వస్తే సంవత్సర కాలంలో వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేస్తానని చెప్పిన ముఖ్యమంత్రి జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత పూర్తిగా మర్చిపోయారని విమర్శించారు. మార్కాపురం ప్రాంతంలో వర్షాలు లేక మరోవైపు ఉపాధి అవకాశాలు లేక ఈప్రాంత ప్రజానీకం జీవనోపాధి కోసం ఇతర జిల్లాలకు పెద్ద ఎత్తున వలసలు వేలుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణ పనుల కోసం పెద్ద ఎత్తున ఉద్యమాన్ని చేపట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ఓబుల్ రెడ్డి మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అధినేత కందుల గౌతమ్ రెడ్డి మాట్లాడుతూ వెలిగొండ ప్రాజెక్టు పూర్తయితే 4 లక్షల 32 వేల ఎకరాలకు సాగునీరు, 16లక్షల మందికి డ్రింకింగ్ వాటర్ అందుతుందని అన్నారు రైతు సమస్యలపై ఎవరైతే నిజాయితీగా పని చేస్తారో వారిని మాత్రమే ఎన్నికల్లోగెలిపించుకోవాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం ఎల్ నారాయణ, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డి శ్రీనివాస్, రైతు సంఘాల కమిటీ జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు, లోక్ సత్తా పార్టీ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర సహాయ కార్యదర్శి చిట్టిపాటి వెంకటేశ్వర్లు, పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్కే సైదా, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు జావీద్ అన్వర్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్కె కాసిం తదితరులు పాల్గొన్నారు.




Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)